శనగ రైతుకు తెగులు దిగులు

- దిగుబడి పై తీవ్ర ప్రభావం
- మంజీర తీరంలో విస్తారంగా సాగు
- పది రోజుల్లో ప్రారంభం కానున్న కోతలు

బోధన్: బోధన్ డివిజన్‌లోని మంజీర నది తీరాన ఈ ఏడాది రబీ సీజన్‌లో శనగ పంటను విస్తారంగా సాగు చేశారు. సీజన్ ప్రారంభంలో అనుకూల వాతావరణ పరిస్థితులు ఉండటంతో పంట సాగుకు రైతులు ఆసక్తి చూపారు. శనగ పైరు ఏపుగా పెరిగినా ఎండు తెగులు విపరీతంగా ఆశించింది. ఈ తెగులు నివారణకు మందును నాలుగైదు సార్లు పిచ్‌కారీ చేసినా ఫలితం దక్కలేదు. సాగు చేసిన పంట విస్తీర్ణంలో అత్యధిక శాతం తెగులు సోకిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో 16 వేల 612 ఎకరాల్లో శనగ సాగైనట్టు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఇందులో బోధన్ డివిజన్‌లోని బోధన్, సాలూర, కోటగిరి, పోతంగల్, రెంజల్ మండలాల్లో అత్యధిక విస్తీరణంలో సాగైంది.

దిగుబడి పై ప్రభావం

ఎండు తెగులు వల్ల పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. సాధారణంగా ఎకరానికి 8 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. గడిచిన ఏడాది రబీ సీజన్‌లో ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగానే దిగుబడి రైతుల చేతికి వచ్చింది. ఈ సారి తెగులు సోకడంతో ఎకరానికి 5 క్వింటాళ్ల లోపే దిగుబడి వచ్చే అవకాశాలున్నాయని రైతులు చెబుతున్నారు. పంట సాగుకు దుక్కి, విత్తు విత్తడం, కలుపు, రసాయనిక ఎరువులు, పురుగు మందులు, కూలీలు, పంట కోత వరకు ఎకరానికి రూ. 15 వేల వరకు ఖర్చు అవుతుంది. మరో పది రోజుల్లో పంట కోతలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుత రబీ సీజన్‌కుగాను ప్రభుత్వం శనగ క్వింటాలుకు మద్దతు ధరను రూ.5,650 ప్రకటించింది. వచ్చే పంట దిగుబడిని మద్దతు ధరతో పోలిస్తే రైతులకు మిగిలేది అంతంత మాత్రమే. గతేడాది దిగుబడి ఆశాజనకంగా ఉండటంతో పాటు ప్రభుత్వం క్వింటాలుకు మద్దతు ధర రూ.5 వేల 440 చెల్లించి సొసైటీల ద్వారా మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది.



సాలూర గ్రామ శివారులో ఎండు తెగులు వైరస్ సోకిన శనగ పంట

నివారణ మందులేని ఎండు తెగులు

పంటకు ఆశించిన ఎండు తెగులు నివారణకు సరైన మందులు లేవని వ్యవసాయ శాఖ అధికారులంటున్నారు. ఈ తెగులు కట్టడికి ముందస్తు జాగ్రత్తలు అవసరమంటున్నారు. ఇందుకు నాణ్యమైన విత్తనాల ఎంపిక, ట్రైకో డెర్మా పౌడర్‌తో విత్తనం శుద్ధి చేయాలంటున్నారు. వేసవి దుక్కులు లోతుగా ఉండి, ఎండకు నేల బాగా ఎండిన తర్వాతే విత్తు వేయాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఏటా పంట మార్పిడి పద్ధతి పాటిస్తే చాలా వరకు వైరస్ ప్రభావం తగ్గించవచ్చని చెబుతున్నారు.

మూడెకరాల్లో పంట సాగు చేశా



మూడెకరాల్లో శనగ పంట సాగు చేశాను. 75 శాతం పంటకు తెగులు సోకింది. ఎకరానికి 3 నుంచి 4 క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. నాలుగు సార్లు మందు పిచ్‌కారీ చేశాను. వైరస్ వల్ల గింజ పూర్తిగా నిండదు. ఇప్పటి వరకు పంట సాగు కోసం రూ.12, 500 పైగా ఖర్చు పెట్టాను. 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశించాను. దిగుబడి రాక ఏమి మిగిలేటట్టులేదు.

– కన్నె రమేష్, రైతు, సాలూర గ్రామం

పంట మార్పిడి విధానం పాటించాలి

ఎండు తెగులు నివారణకు ముఖ్యంగా పంటల మార్పిడి విధానం పాటించాలి. దీంతో పాటు విత్తనశుద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఈ సారి శనగ పంటకు వైరస్ సోకి నష్టం కలిగింది. దిగుబడి తగ్గే అవకాశాలున్నాయి.

– సంతోష్, ఏవో,బోధన్ మండలం

నాసిరకం పనులు.. నిలిచిన బిల్లులు



- నిర్మించిన కొన్ని నెలలకే కల్వర్టుకు పగుళ్లు

డొంకేశ్వర్: మండలంలోని దత్తాపూర్ బైపాస్ బీటీ రోడ్డులో నిర్మించిన కల్వర్టుకు పగుళ్లు ఏర్పడ్డాయి. కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేపట్టడంతో కల్వర్టుకు భారీ పగుళ్లు ఏర్పడి ఒకవైపు వంగిపోయింది. పనులు పూర్తయిన కొన్ని నెలలకే ఇలా జరగడంతో చూసిన వారు నవ్వుకుంటున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ ఏఈ రఘును 'సాక్షి' వివరణ కోరగా కల్వర్టుకు సంబంధించిన సుమారు రూ.4లక్షల బిల్లులను కాంట్రాక్టర్‌కు ఇవ్వకుండా నిలిపివేసినట్లు తెలిపారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

వర్ని(మోస్రా): అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోస్రా మండల కేంద్రంలోని కోళ్ల ఫారం కాలనీలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరగా స్థలాలు ఉంటే మొదటి ప్రాధాన్యతగా ఇళ్లు మంజూరు చేయిస్తానని అన్నారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్థలాలు ఉన్న నిరుపేదలను గుర్తించి జాబితాను అందించాలని సూచించారు. వర్ని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, పిట్ల శ్రీరాములు, మారుతి, శ్రావణ్, నాగమణి పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

క్లుప్తంగా

అగ్గి మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే



డొంకేశ్వర్: మండలంలోని జీజీ నడ్కుడలో జరుగుతున్న అగ్గి మల్లన్న జాతరలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి శుక్రవారం రాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే అగ్గి మల్లన్న ఆలయం వరకు వెళ్లి దేవుడిని దర్శించుకున్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



పెర్కిట్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ రాజు ఎండీఎం నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక ఉన్నత పాఠశాలలను కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల సిలబస్, పరీక్షల గురించి హెచ్‌ఎం రవీందర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

మండల పరిషత్ కార్యాలయం పరిశీలన

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలో త్వరలో ఏర్పాటు చేయనున్న మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని ఆర్మూర్ ఎంపీడీవో సాయిరాం, తహసీల్దార్ రమేశ్ శుక్రవారం పరిశీలించారు. నూతన మండలమైన ఆలూర్‌లో మండల పరిషత్ కార్యాలయ ఏర్పాటుకు భవనాన్ని సిద్ధం చేస్తున్నారు. దీంతో ఏర్పాట్లను ఎంపీడీవో పరిశీలించారు. అలాగే ఎంపీటీసీ ఎన్నికల డ్రాఫ్ట్‌ను ఎంపీడీవో విడుదల చేశారు. ఆలూర్‌లో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. జీపీ కార్యదర్శి రాజలింగం, కారొబార్ సంతోష్ పాల్గొన్నారు.

ఆదర్శ భావాలను అలవర్చుకోవాలి

నవీపేట/ నందిపేట్: నేటి యువత ఆదర్శ అలవాట్లకు బానిస కావాలని సీపీఐఎంఎల్ రాష్ట్ర నాయకుడు నరేందర్ సూచించారు. వేములపల్లి కిరణ్ వర్ధంతిని పురస్కరించుకొని పీవైఎల్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, రవీందర్, సుధాకర్, సాయాగౌడ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు. నందిపేట మండల కేంద్రంలో సీపీఐఎంఎల్, ప్రజాపంథ, ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో కిరణ్ కుమార్ వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కె గంగాధర్, దేవయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

హెగ్డోలిని దోమలెడ్గిలో కలుపొద్దు

రుద్రూర్: కోటగిరి నుంచి విడదీసి నూతనంగా ఏర్పాటు చేసిన పోతంగల్ మండలంలో ప్రస్తుతం ఏడు ఎంపీటీసీ స్థానాలు ఉండగా డిలిమిటేషన్‌లో భాగంగా మరో స్థానాన్ని పెంచారు. అయితే గతంలో హెగ్డోలి గ్రామం హంగర్గా ఎంపీటీసీ స్థానంలో ఉండగా తాజాగా హెగ్డోలి గ్రామాన్ని దోమలెడ్గిలో కలుపుతూ ప్రతిపాదనలు చేశారు. దీనిపై హెగ్డోలి గ్రామస్తులు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. హంగర్గా ఎంపీటీసీ పరిధిలోనూ ఉంచాలని కోరారు. పక్కపక్కనే ఉన్న సోంపూర్, టాక్లీ గ్రామాలను వేర్వేరు పాత ఎంపీటీసీల పరిధిలో చేర్చారు. రెండు గ్రామాలను ఒకే ఎంపీటీసీ స్థానంలో ఉంచాలని కోరుతూ గ్రామస్తులు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

నిధులు మంజూరు చేయాలి

నందిపేట్: పట్టణ కేంద్రంలో వీధిలైట్ల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ నందిపేటవాసులు శుక్రవారం ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాగ సురేశ్, గాండ్ల నర్సాగౌడ్, రాజు, సూది సాయికుమార్, పటేళ్ల రాజు, ఎర్రం మురళి, దమ్మాయి సుధాకర్, సాంబారు లక్ష్మీనారాయణ, గడ్డం చిన్నారెడ్డి, గంగాధర్ గౌడ్, ముత్యం, లక్కంపల్లి రవి, చింత శ్రీనివాస్, బజార్ కొత్తూరు, ప్రవీణ్, చుక్కబుట్ల దీపక్ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులను పాటించాలి

బాల్కొండ: ఆయిల్ పామ్ సాగులో రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలని బాల్కొండ ఉద్యానవన అధికారి రుద్ర వినాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని జలాల్‌పూర్‌లో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ తోటల కోసం రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. కార్యక్రమంలో తరుణ్, రైతులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఫిజిక్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు ఈనెల 4న జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లాస్థాయి టెస్ట్‌లో పాల్గొంటారని పరీక్షల ఇన్‌చార్జి సరోజన లక్ష్మి తెలిపారు.

ఏర్గట్లలో..

మోర్తాడ్: ఏర్గట్ల మండల కేంద్రంలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు రాజశేఖర్, సుధాకర్, విష్ణురాజ్, రవి, వినోద్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న అధికారులు

రెంజల్: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. రెంజల్ మండలంలోని బోర్గాం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న బోడ నర్సింహారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, ఎంఈవో ఆంజనేయులు, శంకర్, సోమలింగంగౌడ్, కిశోర్‌కుమార్, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, తాహెర్, సాయారెడ్డి, ధనుంజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన ఎంఈవో సాయిలును ఉపాధ్యాయులు, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్లకు..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సత్యనారాయణ, బదిలీపై వెళ్తున్న గజానాన్‌ను ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్ సన్మానించారు. నాయకులు కొంతమురళి, రాజు, గుమ్మడి చంద్రయ్య, అజ్జు, జిమ్మిరవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్‌లో..

పెర్కిట్: ఆర్మూర్ ప్రాంతంలో పలు రంగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న వారిని రోటరి క్లబ్ ఆఫ్ ఆర్మూర్ వారు ఎక్సలెంట్ ఒకేషన్ సర్వీస్ అవార్డులు అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, రజనీశ్ కిరాడ్, రాస ఆనంద్, విజయసారథి, కాంతి గంగారెడ్డి, పట్వారి తులసి కుమార్, పట్వారి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కంపెనీ టేకేదార్‌కు..

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌కు చెందిన చార్‌బై బీడీ కంపెనీ టేకేదార్ జనార్దన్‌ను బీడీ కార్మికులు సన్మానించారు. కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దళితులను మోసగించిన కేసీఆర్



మోర్తాడ్: దళితులను మాజీ సీఎం కేసీఆర్ మోసగించారని కాంగ్రెస్ పార్టీ భీమ్‌గల్ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేశ్ అన్నారు. రాష్ట్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులు, దళితులకు ఏమి చేయకుండా వారిని వంచనకు గురిచేసిందని విమర్శించారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నిర్లక్ష్య పాలనపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు వేయించాలి



ఆర్మూర్‌టౌన్: మూగ జీవాల పెంపకందారులు తప్పనిసరిగా తమ జీవాలకు యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జియొద్దీన్ సూచించారు. పట్టణంలోని పోచమ్మ కాలనీలో ఉన్న ఏరియా వెటర్నరీ ఆస్పత్రిలో శుక్రవారం జీవాలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఆర్మూర్‌టౌన్: వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ సూచించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంవీఐ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించాలి



బోధన్‌టౌన్: పట్టణంలోని పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని సబ్‌కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సబ్‌కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి కేంద్రంలోని రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు. అనారోగ్యంతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సేవలు అందించాలని మెడికల్ అధికారిని ఆదేశించారు.

ఆర్మూర్ తహసీల్దార్‌గా సత్యనారాయణ



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో నూతన తహసీల్దార్‌గా సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మోర్తాడ్ నుంచి బదిలీపై ఆర్మూర్‌కు వచ్చారు. ఇది వరకు ఆర్మూర్‌లో విధులు నిర్వహించిన గజానాన్ ముప్కాల్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని అన్నారు.

గ్రోమోర్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కమ్మర్‌పల్లి: తక్కువ ధరలకే విత్తనాలు, ఎరువులు, నాణ్యమైన పురుగుల మందులు లభించే గ్రోమోర్ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లి ఏఎంసీ చైర్మన్ నర్సయ్య సూచించారు. శుక్రవారం కమ్మర్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన మన గ్రోమోర్ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో రమ్యశ్రీ, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు సుంకెట శ్రీను, వూట్నూర్ ప్రదీప్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రుద్రూర్/ బోధన్‌టౌన్: కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వాసవి మాత జీవిత చరిత్ర గూర్చి వివరించారు. కార్యక్రమాల్లో పోల విఠల్‌రావు, రాజు, అర్జున్, బాలాజీ, వినోద్, అశ్విన్, నిశాంత్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కొత్త రాజేశ్వర్, గంజి వెంకటేశం, కంటాల రమేశ్, కొత్త రవీందర్, వాసర గంగాధర్, కన్నె సంతోష్, అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

పెర్కిట్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు అద్దాల శ్రీనివాస్ అన్నారు. మామిడిపల్లి లిల్లిపుట్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహించారు. మొబైల్ వాడకం వల్లే కలిగే అనర్థాలను వివరించారు. నిత్యం యోగా, ధ్యానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ లిల్లిపుట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ధ్యానం చేయిస్తున్న శ్రీనివాస్

అపార్ నంబర్‌ను జనరేట్ చేయాలి



పెర్కిట్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నంబర్‌ను తప్పనిసరిగా జనరేట్ చేయాలని ఎంఈవో రాజగంగారాం హెచ్‌ఎంలకు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలతో కాంప్లెక్స్ స్థాయి సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్, లైబ్రరీలను తప్పకుండా నిర్వహించాలన్నారు. యూడైస్ ప్లస్‌లో లోపాలకు లేకుండా పూరించడానికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ పతాని సురేందర్, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



బోధన్: ఎమ్మార్పీఎస్ సాలూర మండల నూతన కమిటీని గురువారం రాత్రి ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బూరె శంకర్, ఉపాధ్యక్షులుగా బాలరాజ్, రవికిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా దిలీప్, సహాయ కార్యదర్శిగా చింతం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా రెడ్డి శ్యాంరావు, కోశాధికారిగా దమ్మన్‌గావ్ విజయ్, కార్యవర్గ సభ్యులుగా రెడ్డి నగేశ్, పులి ఆంజనేయులు, గంగన్ శివ, గంగాధర్, వాగ్మారే సందీప్, చింతం రవి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకట స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఏజెంట్ గై 001(తెలుగు)-11.10 రాచరికం (తెలుగు)-1.25 మహిష (తెలుగు)-4.15 డాకు మహారాజు(తెలుగు)-6.45 స్కై ఫోర్స్(హిందీ)-9.50
స్క్రీన్-2 –	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	మదగజరాజ(తెలుగు)-10.10 7.10 10.20, స్కై ఫోర్స్(హిందీ)-1.20, డాకు మహారాజు(తెలుగు)-4.05
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40, 4.40, 7.25, 10.00
స్క్రీన్-3	ఏజెంట్ గై 001(తెలుగు)-11.00 4.40 మదగజరాజ(తెలుగు)-1.30 ,7.30 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	మదగజరాజ(తెలుగు)-10.10 10.45 డాకు మహారాజు (తెలుగు)-1.20 7.40 - దేవా(హిందీ)-4.25
స్క్రీన్-3	దేవా(హిందీ)-10.45 7.15 10.30 మహిష(తెలుగు)-2.00 రొమాంటిక్ లైఫ్(తెలుగు)-4.30
స్క్రీన్ -4	ఏజెంట్ గై001(తెలుగు)-11.15 స్కై ఫోర్స్(హిందీ)-1.30 10.25 మదగజరాజ(తెలుగు)-4.15 ప్రేమిస్తావా(తెలుగు)-7.25
లలితామహల్	మదగజరాజ (తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	రాచరికం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	84,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	76,780		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

ఆర్మూరటౌన్: పట్టణంలోని ఎంఐఎం పార్టీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి 13న నిర్వహించే షబ్-ఎ-బరాత్ సందర్భంగా పట్టణంలోని మసీదులు, ముస్లిం కబ్రస్తాన్ ప్రాంతాలను శుభ్రం చేయించాలని కోరారు.

నష్టపరిహారం అందించాలి

నందిపేట్: ఉపాధి పనుల్లో మృతి చెందిన తల్లీకుమార్తెల కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని రైతు నాయకుడు కె గంగాధర్ శుక్రవారం డిమాండ్ చేశారు. అక్కన్నపేటలో తల్లీకుమార్తెలపై బండరాళ్లు పడి మరణించగా మరికొంతమందికి గాయాలయ్యాయి. వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఎంపీటీసీ స్థానాలపై అభ్యంతరాల నమోదు

డొంకేశ్వర్: ఎంపీటీసీ స్థానాల విభజనపై డొంకేశ్వర్ మండలంలో రెండు అభ్యంతరాలు నమోదయ్యాయి. దత్తాపూర్, తొండాకూర్ గ్రామాలను కలిపి ఒక ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలని వేర్వేరుగా అభ్యంతరాలు వచ్చాయి. అధికారులు అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 3న తుది జాబితాను ప్రకటించనున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్ గ్రామానికి చెందిన ఐదుగురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

పెర్కిట్: మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కుష్టు వ్యాధిపై కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గిరిబాబు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్, ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్, ఆశా కార్యకర్తలు సుభద్ర, అరుణ, రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

షీ టీం సేవలపై..

రుద్రూర్: మండలంలోని ఆహార శాస్త్ర విజ్ఞాన సాంకేతిక కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు షీ టీం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే నేరాలు, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, సైబర్ నేరాల గూర్చి వివరించారు. కార్యక్రమంలో రుద్రూర్ ఎస్సై సాయన్న, కళాశాల ప్రిన్సిపాల్ కల్పన, బోధన్ షీ టీమ్ విజయ్‌కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై..

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం వైద్య శాఖ సిబ్బంది విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సంతోష్, ఉదయ్, హెచ్‌ఎం యోగేశ్, ఏఎన్‌ఎంలు జమున, రాజ గంగు, ఆశా వర్కర్లు జమున, నాగలత, పద్మ, భూలక్ష్మి, ఎలిజిబెత్ పాల్గొన్నారు.

నియామకం

మోర్తాడ్: బీసీ సంక్షేమ సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షుడిగా సుంకం రాజేశ్వర్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యామ్ తెలిపారు. శుక్రవారం రాజేశ్వర్‌కు నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు రాంగిరి నర్సయ్య, మంచిర్యాల ప్రభాకర్, సురేశ్, రుక్మాజి, ఇంద్రాల లచ్చయ్య, చిట్యాల దామోదర్, వేల్పూల రాకేశ్, పల్లికొండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.